వరదాయిని ఉగ్రరూపం

వరదాయని కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. ఉధృతంగా ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. ఊళ్లకు ఊళ్లను మింగేస్తోంది. పంటలను కబళిస్తోంది. ఫలితంగా ప్రజలు అల్లాడు తున్నారు. జలవిలయంలో చిక్కుకుని హాహాకారాలు చేస్తున్నారు. బాధితులను కాపాడేందుకు సహాయక సిబ్బంది చర్యలు చేపట్టారు. పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సహాయక చర్యల్లో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఫలహారంలా భోజనాలు అందించడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- జలదిగ్బంధంలో లంక గ్రామాలు
- నీట మునిగిన భవనాలు
- పడవల్లో ఆహారపదార్థాల సరఫరా
- సురక్షిత ప్రాంతాలకు తరలుతున్న బాధితులు
- ఫలహారంలా భోజనాలు
- సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం
- బాధితుల ఆవేదన


భట్టిప్రోలు మండలం వెల్లటూరు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

భట్టిప్రోలు/కొల్లూరు/పిట్టలవానిపాలెం/రేపల్లె రూరల్/వేమూరు/బాపట్ల/కర్లపాలెం: భట్టిప్రోలు మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక, ఓలేరు పల్లెపాలెం గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వెల్లటూరు ఊట కాల్వ, పెదపులివర్రు–గొరిగపూడి, ఓలేరు వద్ద కరకట్ట బలహీనపడింది. పటిష్టతకు గ్రామస్తులు ఆదివారం రాత్రి నుంచి ఇసుక బస్తాలు అడ్డుగా వేశారు. బాపట్ల కలెక్టర్ జె. వెంకట మురళి ఘటన స్థలాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పలుచోట్ల అధికారులు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులను తరలించారు. లంక గ్రామాల్లో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని గ్రామాల్లో ప్రజలు డాబాలపైకి చేరి సహాయం కోసం నిరీక్షిస్తున్నారు. పునరావాస కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ పరిశీలించారు. కొల్లూరు మండలంలో 21 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పిట్టలవానిపాలెం మండలంలో వరి పొలాలు నీటమునిగాయి. పొలాల్లో నీటిని రైతులు బయటకు తోడుతున్నారు. రేపల్లె మండలంలో పురాతన దేవాలయాలు నీటమునిగాయి. భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో సర్పంచ్ నీలా ఉషారాణి, ఆధ్వర్యంలో కరకట్ట పటిష్టత పనులు స్థానికులు చేపట్టారు. ఇసుక మూటలు వేసి కట్ట తెగకుండా కాపలా కాస్తున్నారు. వ్యవసాయ శాఖ డీడీఏ ఎం.విజయనిర్మల చెరుకుమిల్లి మండలంలో పొలాలను పరిశీలించారు.

- బాపట్ల మండలంలో ముంపునకు గురైన పొలాలను వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి పరిశీలించారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జేసీఎస్ కన్వీనర్ వడ్డిముక్కల డేవిడ్, పార్టీ బాపట్ల పట్టణ కన్వీనర్ కాగిత సుధీర్ బాబు, మండల కన్వీనర్ కోకి రాఘవరెడ్డి, జోగి రాజా, చల్లా రామయ్య పాల్గొన్నారు.
- భట్టిప్రోలులో కృష్ణమ్మ శాంతించాలని శుక్రవారోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కర్లపాలెం మండలంలో పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు.


పిట్టలవానిపాలెంలో మునిగిన వరిపొలాలు

సహాయక చర్యల్లో పాలుపంచుకుందాం

వైఎస్సార్‌సీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి

వరద సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు పాలుపంచుకోవాలని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన భట్టిప్రోలు మండలంలోని వరద ప్రభావిత గ్రామాలలో పర్యటించారు. పెదపులివర్రు–గొరిపూడి వద్ద వరద ఉధృతిని పరిశీలించారు. బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంకట ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, ఓలేరు సర్పంచ్ మేరుగ రంగారావు, ఎంపీటీసీ సభ్యురాలు నీలా సాంబమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు జల్లి జోషిరాంత్, కరంశెట్టి బాలు, దావూరినాగమల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.


పెదపులివర్రు--గొరిపూడి వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న వరికూటి అశోక్‌బాబు

సత్యసాయి సేవా సంస్థ వితరణ


వెల్లటూరు పునరావాస కేంద్రానికి ఆటోలో తీసుకువచ్చిన మినరల్ వాటర్ బాటిళ్లు

భట్టిప్రోలు మండలం వెల్లటూరు జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు సోమవారం సత్యసాయి సేవా సంస్థ వెయ్యి మినరల్ వాటర్ బాటిళ్లు,, 50 కిలోల బియ్యంను అందజేసింది. సత్యసాయి సేవా సంస్థను తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు అభినందించారు.

ఫలహారంలా భోజనాలు


దోనేపూడి కరకట్టపై ముంపు వాసులకు సరఫరా చేయకుండా ఉంచిన భోజనాలు

బాధితులకు భోజనాలు ఫలహారంలా అందించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. భోజనాలు ఇంటింటికీ ప్యాకెట్ల రూపంలో పడవల ద్వారా పంపిణీ చేయాల్సి ఉండగా కొన్నిచోట్ల పాత్రల్లో తీసుకొచ్చి ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉంచారు. ఫలహారంలా కొందరికి మాత్రం పెట్టారు. కొన్నిచోట్ల ప్యాకెట్లలో వచ్చిన భోజనాలు సరిపోలేదు. రెండు వేల ప్యాకెట్లు వచ్చినట్టు లెక్కల్లో ఉండగా, వెయ్యి ప్యాకెట్లే కనిపించాయి. ఈ విషయం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.


పిట్టువారిపాలెంలో పొలాల్లో నీటిని బయటకు పోయే చర్యలు చేపడుతున్న రైతులు


కొల్లూరు మండలం పెసర్లంకలో వరదలో చిక్కుకున్న పౌరసరఫరాల శాఖ మహిళా ఉద్యోగులు


ఆవులవారిపాలెం అడ్డరోడ్డు వద్ద చిక్కుకుపోయి సహాయం కోసం పడిగాపులు కాస్తున్న కార్మికులు


పెదపులివర్రు-గొరిగపూడి వద్ద కరకట్టకు అడ్డుగా ఇసుక మూటలు వేస్తున్న స్థానికులు


బాపట్లలో పొలాలను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కొల్లూరు మండలం గాజుల్లంకలో ఇంటి వరండాలో నీటిలోనే ఉన్న పశువులు


కొల్లూరు మండలం పెసర్లంకలో వరద నీటిలో మునిగిన పొక్లెయిన్, ట్రాక్టర్


కొల్లూరు మండల పోతార్లంకలో ప్రభుత్వ పాఠశాలలోకి చేరిన వరద నీరు

క్లుప్తంగా

వరద బాధితునికి పాము కాటు



వేమూరు: కొల్లూరు మండలంలో ఆవులవారి పాలెం గ్రామానికి చెందిన వ్యక్తి పాముకాటుకు గురయ్యాడు. సార బత్తుని అనిల్ అనే వ్యక్తి వరద నీటిలో గేదెలకు గడ్డి వేయడానికి వెళ్తుండగా పాము కాటు వేసింది. విషయం తెలిసిన ఎస్పీ తుషార్ డూడీ ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపి అనిల్‌ను పడవలో కొల్లూరు లాకు వద్దకు తీసుకొచ్చారు. పోలీస్ జీపులో ఆస్పత్రికి తరలించారు. అనిల్‌కు ప్రాణాపాయం లేదని ఎస్పీ చెప్పారు.

పోలీసుల పేరుతో మోసం

బాపట్లటౌన్: పోలీసుల పేరుతో దరివాదకొత్త పాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగిని మోసంచేసి రూ.9.70 లక్షల సొమ్మును సైబర్ నేరస్తులు స్వాహా చేసిన ఘటన వెలుగు చూసింది. గ్రామానికి చెందిన ఐ.హరికృష్ణ, గతంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యాడు. ఆగస్టు 17న ముంబై పోలీసులమంటూ ఒక వ్యక్తి ఫోన్ చేసి కెనరాబ్యాంక్‌లో మీరు క్రెడిట్ కార్డు తీసుకుని తిరిగి చెల్లించలేదని కేసు నమోదైందని చెప్పారు. దీంతో భయపడిన హరికృష్ణ నాకు కెనరా బ్యాంక్‌లో క్రెడిట్ కార్డు లేదని చెప్పాడు. ఖాతా వివరాలు పంపిస్తే వెరిఫై చేస్తామని అవతలి వ్యక్తి బదులివ్వడంతో పోలీసులని నమ్మిన హరికృష్ణ ఖాతా వివరాలు పంపాడు. ఆ తర్వాత హరికృష్ణ ఖాతా నుంచి ఆగస్టు 22న రూ.3.80 లక్షలు, ఆగస్టు 30న రూ.5.90 లక్షలు డ్రా చేసుకున్నారు. దీంతో హరికృష్ణ సోమవారం రూరల్ పోలీసులను ఆశ్రయించాడు.

పశువైద్యశాల భవనానికి నిధులు ఇస్తాం : గొట్టిపాటి

కర్లపాలెం/వేమూరు: పశు వైద్యశాలకు నూతన భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం మంత్రి రవికుమార్ కర్లపాలెం సెంటర్‌లో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలను ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజుతో కలిసి సందర్శించారు. భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబుతో కలిసి కొల్లూరు లాక్ వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు. వరద బాధితుల పూర్తి బాధ్యత అధికారులు తీసుకోవాలని సూచించారు.

దస్తావేజులు పోయినవి

చిరసాని రాజేశ్వరి W/o: సదాశివరెడ్డి, R/o. డోర్ నెం: 1-41, చోడిపాలెం, భవనంవారి పాలెం, పిట్టలవానిపాలెం, బాపట్ల జిల్లా. మా అత్తయ్య గారి పేరిట మంతెనవారిపాలెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ లింక్ డాక్యుమెంట్ నెం: 205/1961గా గల ఒరిజినల్ డాక్యుమెంట్స్ చందోలు బస్టాండ్‌లో జిరాక్స్ కోసం వెళ్ళుచుండగా మార్గమధ్యలో జారిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు పైన అడ్రస్సుకు అందజేయగలరు.

జన గుండెల్లో మహానేత

- వైఎస్సార్‌కు ఊరూవాడా నివాళి
- వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు
- పాల్గొన్న పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజలు

చెరుకుపల్లి/బాపట్ల/వేమూరు/రేపల్లె రూరల్/పిట్టలవానిపాలెం/భట్టిప్రోలు/కొల్లూరు/నగరం/కర్లపాలెం: సువర్ణ పాలన అందించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల గుండెల్లో కొలువై ఉన్నారని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్ చెప్పారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని చెరుకుమిల్లిలో సోమవారం నిర్వహించారు, పార్టీ కార్యాలయంతోపాటు, దేవీచౌక్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు ఈవూరి గణేష్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సువర్ణపాలనను కీర్తించారు. కార్యక్రమంలో ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

- చుండూరు మండలం మోదుకూరులో వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అనపురెడ్డి రఘురామిరెడ్డి పాల్గొన్నారు.
- బాపట్లలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంతోపాటు కర్లపాలెం రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి పాల్గొన్నారు. శారా ఫెయిత్ ఫౌండేషన్‌లో అనాథలకు వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య పుస్తకాలు అందించారు. భోజన వసతి కల్పించారు.
- నగరంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.
- వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఎంపీపీ యారం వనజ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆట్ల నాగేశ్వరరెడ్డి, చింతాయపాలెం సొసైటీ చైర్మన్ మరకాపెదవెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు దేవరకొండ అంకమ్మ పాల్గొన్నారు.
- వేమూరు బస్టాండ్ సెంటరు, జంపని, వలివేరుల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.
- వైఎస్సార్ సీపీ రేపల్లె పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, మార్కెట్ యార్డు చైర్మన్ దేవగిరి సాంబశివరావు పాల్గొన్నారు.
- పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం శివారు కప్పలవారిపాలెంలో, భవనంవారిపాలెంలో ఎంపీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సింధు ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. పిట్టువారిపాలెంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో యేట్ర శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. పిట్టలవానిపాలెంలో వైఎస్సార్‌కు నివాళి అర్పించారు. చోడిపాలెంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.
- భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, ఎంపీటీసీ సభ్యులు కొతరపు పద్మావతి పాల్గొన్నారు. రాచూరులో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చిల్కా రత్నబాబు పేర్కొన్నారు.
- కొల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు బిట్రగుంట సత్యనారాయణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కొల్లూరు ఎంపీటీసీ సభ్యురాలు బుల్లా నవరత్నం తదితరులు పాల్గొన్నారు.


బాపట్లలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన నాయకులు


చోడిపాలెంలో..


నగరంలో ఎంపీపీ శ్రీకృష్ణయ్య ఆధ్వర్యంలో..


భట్టిప్రోలు మండలం అద్దేపల్లిలో..


బాపట్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..


బాపట్ల శారాఫెయిత్ ఫౌండేషన్‌లో పిల్లలకు పుస్తకాల పంపిణీ


పిట్టలవానిపాలెం మండలం కప్పలవారిపాలెంలో..


భవనంవారిపాలెంలో..


పిట్టువారిపాలెంలో..


కొల్లూరులో..


భట్టిప్రోలులో..


భట్టిప్రోలు మండలం రాచూరులో..


కర్లపాలెం సెంటర్‌లో..


పిట్టలవానిపాలెంలో..


జంపని గ్రామంలో..


వలివేరులో..



రేపల్లె పట్టణంలో..